

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 18-12-2022 సంపుటి : 04 సంచిక : 104 పేజీలు : 4 వెల : రూ 3-00

## జంతర్‌మంతర్ వద్ద అమరావతి రైతుల ధర్నా





దిల్లీ: ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంత రైతులు దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టారు. తమ ఉద్యమాన్ని ప్రారంభించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా దేశ రాజధానిలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతుల నిర్ణయించారు. దీనిలో భాగంగా 'ధరణికోట నుంచి ఎర్రకోట' పేరుతో ప్రత్యేక రైలులో దిల్లీ చేరుకున్న రైతులు.. ఇవాళ జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగారు. రైతుల నిరసనకు తెదేపా, కాంగ్రెస్, జనసేన, సీపీఐ నేతలు మద్దతు పలికారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, తెదేపా ఎంపీలు గల్లా జయదేవ్, రామ్మోహన్‌నాయుడు, ఏఐసీసీ కార్యదర్శి జేడీ శీలం, ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు, తెదేపా మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, జనసేన నేత హరిప్రసాద్ తదితరులు సంఘీభావం తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రేపు, ఎల్లుండి వివిధ పార్టీల నేతలను అమరావతి రైతులు కలవనున్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు.. అమరావతి ప్రాంత రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించనున్నారు.

## మోదీ బిజీ బిజీ.. ఒకే రోజు 2 రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటన



దిల్లీ: వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న మేఘాలయ రాష్ట్రాల్లో ప్రధాని మోదీ ఆదివారం సుడిగాలి పర్యటన చేపట్టనున్నారుదాదాపు రూ.6,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ప్రకటన విడుదల చేసింది. షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ (ఎన్‌ఈసీ) స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు. ఎన్‌ఈసీ 1972, నవంబరు 7న ప్రారంభమైంది. వివిధ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా ఈశాన్య ప్రాంతాల్లో సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తోంది. రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో విద్య, వైద్యం, క్రీడలు, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో పౌరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తోంది. స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. దాదాపు రూ. 2,450 కోట్లతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో టెలికం సేవలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 4జీ నెట్‌వర్క్ మొబైల్ టవర్లను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. షిల్లాంగ్‌లోని ఉమ్‌సాలిలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఐఐఎం)ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి త్రిపుర చేరుకోనున్న మోదీ దాదాపు రూ.4,350 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ.3,400 కోట్ల వ్యయంతో నిర్మించిన గృహాల ప్రారంభోత్సవ వేడుకల్లో మోదీ పాల్గొననున్నారు. దాదాపు 2 లక్షల మందికి లబ్ధి చేకూరే విధంగా ఈ గృహ నిర్మాణాలు చేపట్టారు. రాష్ట్రాల మధ్య అనుసంధానత మరింత అభివృద్ధి చెందేలా అగర్తల బైపాస్ (ఎన్‌హెచ్-08) రోడ్డు విస్తరణ చేపట్టారు. దీనిని ప్రధాని లాంఛనంగా ప్రారంభించనున్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన కింద 230 కిలోమీటర్ల పొడవైన 32 రహదారులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఆతర్వాత ఆనంద్‌నగర్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, అగర్తలలోని గవర్నమెంట్ డెంటల్ కాలేజీలను ప్రధాని ప్రారంభించనున్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానం.. ఏపీ సర్కార్ ఉత్తర్వులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి 1-9వ తరగతి వరకు రెండు సెమిస్టర్ల విధానాన్ని తీసుకురానున్నారు. 2024-25 నుంచి పదో తరగతిలోనూ సెమిస్టర్ విధానం అమలు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అందుకు సంబంధించిన పాఠ్య పుస్తకాలను కూడా పంపిణీ చేయనున్నారు. ఈమేరకు అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు, ఆర్జేడీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.



## ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానం




అమరావతి: ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానం తెస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ రెండు సెమిస్టర్‌లు, పదో తరగతికి సంబంధించి 2024-25 సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టనున్నారు. ఇక విద్యా సంవత్సరం ప్రారంభంలోనే రెండు సెమిస్టర్‌లకు జగనన్న విద్యా కానుక ద్వారా పుస్తకాలు పంపిణీ చేయనున్నారు.

## 'మాచర్లలో మంట పెట్టింది చంద్రబాబే'

తాడేపల్లి: మాచర్లలో విధ్వంసానికి కారకుడు చంద్రబాబేనని మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. మాచర్ల టీడీపీ ఇంచార్జి విధ్వంసానికి సూత్రధారి అని అంబటి రాంబాబు విమర్శించారు. దాడులు చేయాలని చంద్రబాబు బహిరంగం సభల్లోనే రెచ్చగొట్టా మాట్లాడిన సంగతిని గుర్తు చేశారు. ప్లాన్ ప్రకారమే మాచర్లలో టీడీపీ నేతలు దాడులు చేశారని అంబటి స్పష్టం చేశారు.'మాచర్లలో రౌడీ రాజ్యానికి ఆజ్యం పోసిందే బ్రహ్మారెడ్డి'మాచర్లలో రౌడీ రాజ్యానికి ఆజ్యం పోసిందే బ్రహ్మారెడ్డేనని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దారునంగా కొట్టారని, బ్రహ్మారెడ్డి గొడవలు సృష్టించడమే పనిగా పెట్టుకున్నారని, వైఎస్సార్‌సీపీ ప్రశాంత వాతావరణ కోరుకుంటోందన్నారు. చంద్రబాబు రౌడీ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, హింస, నేర ప్రవర్తనతో ఎన్నికల్లో గెలవలేరన్నారు.



## నివురుగప్పిన నిప్పులా మాచర్ల.. ఎక్కడికక్కడ తెదేపా నేతల గృహనిర్బంధం



గుంటూరు: పల్నాడు జిల్లా మాచర్లలో రణరంగం తర్వాత అక్కడి పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా మారాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారమే అండగా వైకాపా అల్లరి మూకలు.. ఇళ్లపై పడి చేసిన విధ్వంసం నుంచి భాధితులు ఇంకా తేరుకోలేదు. నగలు, విలువైన ఆభరణాలు దోచుకున్నారంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన పరిణామాలతో మాచర్ల పట్టణంలో 144 సెక్షన్ కొనసాగుతోంది. భారీగా పోలీసులను మోహరించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు మాచర్లలో వైకాపా శ్రేణుల విధ్వంసకాండను నిరసిస్తూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందించేందుకు 'చలో నరసరావుపేట' పేరుతో తెదేపా నేతలు బయల్దేరగా పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. పార్టీ నేతలు నరసరావుపేట వెళ్లకుండా పల్నాడు ప్రాంతంలోని నేతలను ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేశారు. దీంతో పలుచోట్ల పోలీసులు, తెదేపా నేతల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.





గుంటూరులో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర.. వినుకొండలో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు జీవీ ఆంజేయులు తదితరులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ జీవీ ఆంజనేయులు ఆందోళనకు దిగారు. రోడ్డుపైనే బైఠాయించి ఆయన నిరసన తెలిపారు. మరోవైపు పోలీసు వలయాన్ని ఛేదించుకొని నక్కా ఆనందబాబు, ధూళిపాళ్ల నరేంద్ర నరసరావుపేటకు కారులో బయల్దేరి వెళ్లారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ తెదేపా నేతలు మండిపడ్డారు.

## నిర్మలా సీతారామన్ నేతృత్వంలో 48వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం

న్యూఢిల్లీ: 48వ వస్తువులు, సేవల పన్ను(జిఎస్‌టి) మండలి సమావేశాన్ని శనివారం న్యూఢిల్లీలో నిర్వహించారు. దీనికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహించారు. దీనికి సంబంధించిన ట్వీట్‌ను కూడా ఆమె చేశారు. ఈ సమావేశంలోని ముఖ్యాంశాలు ఇవి: 1. కొన్ని తప్పులను నేర రహితం చేయడానికి జిఎస్‌టి కౌన్సిల్ ఒప్పుకుంది. ప్రాసిక్యూషన్‌కు పరిమితిని రూ. 2 కోట్లకు పెంచింది. ఈ విషయాన్ని రెవెన్యూ సెక్రటరీ సంజయ్ మల్హోత్రా తెలిపారు.

2. సమయాభావం వల్ల ఏజెండాలోని 15లో 8 అంశాలు మాత్రమే జిఎస్‌టి మండలి నిర్ణయిస్తుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్‌టి అప్పీలేట్ ట్రిబ్యూనల్స్ ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని పరిగణలోకి తీసుకోలేదన్నారు.




3. పాన్ మసాలా, గుట్కా బిజినెస్‌లో పన్ను ఎగవేతను నిరోధించే యంత్రాంగానికి సంబంధించిన అంశాన్ని కూడా చర్చకు తీసుకోలేదు.

4. మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా అధ్యక్షతన మంత్రుల బృందం(జిఒఎం) రూపొందించిన నివేదిక కేవలం కొన్ని రోజుల క్రితమే అందినందున, ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోలపై జిఎస్‌టి అంశాన్ని చర్చించలేదని మల్హోత్రా తెలిపారు.

5. మంత్రుల బృందం నివేదిక సైతం జిఎస్‌టి కౌన్సిల్ సభ్యులకు సర్క్యులేట్ కాలేదని మల్హోత్రా తెలిపారు.

6. పప్పుదినుసుల పొట్టుపై జిఎస్‌టిని 5 శాతం నుంచి 0కు తగ్గించారు.

# సంపాదకీయం

ఆదివారం 18-12-2022

## తెరపైకి ఒకే దేశం ఒకే ఎన్నిక

ఒకే దేశం- ఒకే ఎన్నిక అంశం పార్లమెంట్ వేదికగా మరోసారి చర్చకు వచ్చింది. దేశంలో లోక్‌సభ, అన్ని శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపడంపై కేంద్రం మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యయం భారీగా పెరిగిపోతోందని, అందుకే జమిలి ఎన్నికలే మేలని అభిప్రాయపడింది. ఎన్నికలంటేనే భారీ బడ్జెట్‌తో కూడుకున్న వ్యవహారమని.. అదే దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల భారీ వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు ప్రభుత్వ ఖజనాకు ఆదా చేయవచ్చని తెలిపింది. ఈ మేరకు రాజ్యసభలో ఓ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎన్నికల చట్టాల్లో సంస్కరణలపై లా కమిషన్ ఇచ్చిన నివేదికలో పరిపాలనలో స్థిరత్వం కోసం లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించిందని మంత్రి తెలిపారు. జమిలి ఎన్నికలతో ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదా అవ్వడంతో పాటు అధికార యంత్రాంగం పరిపాలన, శాంతిభద్రతలపై పనిచేసేందుకు ఆటంకాల్ని నివారించవచ్చన్నారు.ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానంలో పార్లమెంట్ నుంచి స్థానిక సంస్థలకు లేదా పార్లమెంట్‌తో పాటే రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడాన్నే జమిలి ఎన్నికలుగా పేర్కొంటారు. పోలింగ్ బూత్‌కి వెళ్లిన ఓటరు ఒకేసారి ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక సంస్థ ప్రతినిధికి ఓటు వేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఒక నిర్ణీత వ్యవధిలో ఈ ఎన్నికలను నిర్వహిస్తారు. దీంతో ఏటా విడివిడిగా పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిపే అవసరం ఉండదు. గతంలో ఈ విధానం అమలులో ఉన్నప్పటికీ ఆ తర్వాత ఏర్పడిన రాజకీయ సంక్షోభం కారణంగా ఈ విధానానికి బ్రేక్ పడింది.లోక్‌సభ, అసెంబ్లీలకు 1951-52, 1957, 1962, 1967లలో ఏకకాలంలో ఎన్నికలు జరిగాయి. అయితే, 1968, 1969లలో కొన్ని అసెంబ్లీలు రద్దు కావడంతో ఈ ప్రక్రియకు అంతరాయం ఏర్పడిందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఈ అంశంపై విపక్షాలు సైతం భిన్నాభిప్రాయాలతో ఉన్నాయి. కొంతమంది ఈ తరహ ఎన్నికలను స్వాగతిస్తుంటే కొన్ని పార్టీలు మాత్రం వ్యతిరేకిస్తున్నాయి.కానీ, ఈ అంశంపై వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలు వేరువేరుగా ఉన్నాయి. గత ఏడాది లా కమిషన్ ఈ అంశంపై వివిధ రాజకీయపార్టీలను సంప్రదించింది. టీఆర్ఎస్, శిరోమణి అకాలీదళ్ లాంటి పార్టీలు 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ఆలోచనను సమర్థించాయి.అయితే, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ, ఏఐయూడీఎఫ్, గోవా ఫార్వార్డ్ పార్టీ దీనిని వ్యతిరేకించాయి.కాంగ్రెస్ దీనిపై తమ వైఖరిని నిర్ణయించుకునే ముందు మిగతా విపక్షాలతో చర్చించాలని చెప్పింది.లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం అప్రజాస్వామికం అని, సమాఖ్య సిద్ధాంతాలకు అది వ్యతిరేకం అని చెప్పింది.ఇలా నిర్వహించాలనే ఆలోచన అసాధ్యం అన చెప్పిన సీపీఐ ఆ ప్రయత్నం ప్రజాతీర్పును, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుందని చెప్పింది.నిబంధనలు మార్చి ఇలా ఎన్నికలు నిర్వహించవచ్చని, కానీ ఆ మార్పులు దేశ రాజ్యాగంలోని పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సమాఖ్యవాదం అనే రెండు అంశాలకు వ్యతిరేకంగా ఉంటాయని కూడా చెప్పింది."ఒక దేశం, ఒక ఎన్నిక' నిర్వహించడం అంటే అర్థం ఎన్నికలన్నీ ఐదేళ్ల తర్వాతే జరుగుతాయి. ఆ లోపు రావు. అదే ఇప్పటి వ్యవస్థను చూస్తే, ఒకవేళ అసెంబ్లీలో ఏ పార్టీకైనా ఆధిక్యం లేదని అనిపిస్తే, ఐదేళ్ల లోపే మళ్లీ ఎన్నికలు రావచ్చు. కానీ, 'ఒక దేశం, ఒక ఎన్నిక' వ్యవస్థలో అలా జగదు" అని సుహాస్ పల్షికర్ చెప్పారువన్ ఎలక్షన్‌లో ఎప్పుడు లోక్‌సభ ఎన్నికలు వస్తే, అసెంబ్లీ ఎన్నికలు కూడా అప్పుడే రావాలి. చాలా ఏళ్ల నుంచీ ఈ అంశంపై చర్చిస్తున్నారు. ఇప్పుడు ఇది మరోసారి చర్చకు వచ్చింది.దీనివల్ల నిధులు ఆదా అవుతాయని తనకు అనిపించడం లేదని సుహాస్ పల్షికర్ చెప్పారు. ఒకవేళ నిధులు ఆదా అవుతాయని అనుకున్నా, దానికోసం ప్రజాస్వామ్యాన్ని అంతం చేస్తారా అన్నారు.ఓటర్లు లోక్‌సభ ఎన్నికల సమయంలో ఒక విధంగా, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక విధంగా ఓటు వేస్తారని చెబుతారు."ఈ రెండు ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే ఓటర్లు కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే పార్టీకి ఓటు వేస్తార"ని ఒక దేశం, ఒకే ఎన్నిక ఆలోచనను వ్యతిరేకిస్తున్న వారు చెబుతున్నారు.కానీ ఈ ఆలోచన, ఈ అంశాన్ని సమర్థించేవారు మాత్రం ఒడిశాలో ఎన్నికలను ఉదాహరణగా చెబుతారు. 2004లో ఒడిశాలో ఎన్నికలు జరిగినప్పుడు నాలుగు అసెంబ్లీలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కానీ అక్కడ ఫలితాలు వేరువేరుగా వచ్చాయి అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా అలాగే జరిగింది.

# పల్నాడులో టెన్షన్..

గుంటూరు, డిసెంబర్ 17,పల్నాడు జిల్లా మాచర్లలో హై టెన్షన్ నెలకొంది. రాత్రి జరిగిన అల్లర్ల నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. దీంతో ఎస్పీ రవిశంకర్ రెడ్డి రాత్రే మాచర్లకు చేరుకున్నారు. మరిన్ని దాడులు జరగకుండా పటిష్ఠ బందోబస్తు కాస్తున్నారు. అయితే ప్రస్తుతానికి మాచర్లలో 144 సెక్షన్ అమలు చేస్తుండగా.. పోలీసులు షాపులు మూయిస్తున్నాయి. కాగా.. మాచర్ల పట్టం రణరంగంగా మారింది. టీడీపీ, వైసీపీ ఒకరిపై ఒకరు దాడులతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మాచర్ల టీడీపీ ఇంచార్జ్ బ్రహ్మారెడ్డి ఇంటికి నిప్పుబెట్టారు. దీంతో మాచర్లలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సాయంత్రం ఆరు గంటలు దాటిన సమయంలో టీడీపీ ఇదేం ఖర్మ ప్రోగ్రాం చేపట్టింది. దానికి దీటుగా మరోవైపు జై పీఆర్కే అంటూ నినాదాలు చేశారు. పార్టీ శ్రేణులు పోటాపోటీ నినాదాలతో మొదలైన రగడ.. వైసీపీ, టీడీపీ శ్రేణులు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకునే స్థాయి నుంచి కర్రలు, రాడ్లతో దాడు చేసుకునే స్టేజ్ వరకు వెళ్లిపోయింది.ఇరు పార్టీల దాడులతో మాచర్లలో ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. ప్రోగ్రాం నిలిపివేసిన పోలీసులు వెంటనే టీడీపీ ఇంచార్జ్ బ్రహ్మారెడ్డిని అదుపులోకి తీసుకొని గుంటూరు తరలించారు. దాడులతో ఆగకుండా దమనకాండ వరకు వెళ్లింది పరిస్థితి. బ్రహ్మారెడ్డి ఇంటితో పాటు మరో టీడీపీ కార్యకర్త ఇంటిని ధ్వంసం చేశారు దుండగులు. వాహనాలను ధ్వంసం చేసి నిప్పుపెట్టారు. సమయం రాత్రి 11గంటలైనా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఎక్కడిక్కడ దాడులకు పాల్పడే వారిని చెదరగొట్టారు. పరిస్థితిని సర్దుమణిచారు.మాచర్లలో జరిగిన గొడవలకు ఫ్యాక్షన్ మూలాలే కారణమని చెప్పారు ఎస్పీ. వెల్దుర్ధి మర్డర్ కేసులో ఉన్న ఫ్యాక్షన్ నాయకులు రాజకీయ పార్టీల ఆశ్రయం పొంది గొడవలకు పాల్పడ్డారని తెలిపారు ఎస్పీ. వెల్దుర్తి చుట్టూ ప్రక్కల గ్రామాలలో హత్యకేసులో ఉన్న ముద్దాయిలే మాచర్లకు వచ్చారని ఎస్పీ చెప్పారు. చంద్రబాబు ప్లాన్ బిలో భాగమే ఈ దాడులని చెప్పారు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి. దీనిపై నిజ నిర్ధారణ కమిటీ వేసి.. రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఏదో జరిగిపోయిందని చంద్రబాబు చెప్పే ప్రయత్నం చేస్తారని విమర్శించారు పిన్నెల్లి.మరోవైపు వైసీపీ ఉద్దేశ పూర్వకంగానే దాడికి పాల్పడిందని చెప్పారు టీడీపీ నేత బ్రహ్మారెడ్డి. ముందస్తుగా సమాచారం ఇచ్చినా దాడులు అడ్డుకోవటంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ దాడి ఘటనపై చంద్రబాబు, లోకేశ్, అచ్చెన్నాయుడు సీరియస్ అయ్యారు. పోలీసుల సహకారంతో వైసీపీ మూకలు రెచ్చిపోయారంటూ విమర్శించారు. మాచర్లలో హింసపై గుంటూరు డీఐజీ కి చంద్రబాబు ఫోన్ చేశారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గూండాలకు సహకరించిన పోలీసు సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.ఏపీలో వైసీపీ అరాచక పాలనకు మాచర్ల ఘటన నిదర్శమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ రౌడీ మూకలు పోలీసుల సహకారంతో మరోసారి టీడీపీ శ్రేణులపై దాడికి పాల్పడటం దారుణమని నారా లోకేశ్ ఆరోపించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ వారిపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడటం రాష్ట్రంలో అరాచక పాలనకి నిదర్శనమన్నారు. దాడి చేసిన వైసీపీ గూండాలను వదిలేసిన పోలీసులు టీడీపీ కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చెయ్యడం, మాచర్ల టీడీపీ ఇంఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిని అదుపులోకి తీసుకోవడం వైసీపీకి కొమ్ముకాయడమే అన్నారు. టీడీపీ వర్గీయుల కార్లు, ఇళ్లు తగలబెట్టి, దాడులకు పాల్పడిన వైసీపీ కార్యకర్తలను తక్షణమే అరెస్టు చేయాలని లోకేశ్ డిమాండ్ చేశారు. వైసీపీ మూకల దాడిలో గాయపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని లోకేశ్ ప్రకటించారు.

# మాగంటి బాబు స్థానంలో......కొత్తముఖం

ఏలూరు, డిసెంబర్ 17, వచ్చే సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై క్లారిటీకి వస్తున్న చంద్రబాబు ఏలూరు లోక్‌సభ అభ్యర్థి విషయంలో కొంత స్పష్టతకు వచ్చినట్లే కనపడుతుంది. 2009 ఎన్నికల నుంచి వరుసగా ఇక్కడ టిడిపి తరఫున ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి మాగంటి బాబు పోటీ చేస్తూ వస్తున్నారు. 2009 - 2019లో ఓడిన మాగంటి 2014 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు. కాంగ్రెస్‌లో దెందులూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేసిన మాగంటి 2009 ఎన్నికలకు ముందు టిడిపిలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో కావూరు సాంబశివరావు చేతిలో ఓడిన మాగంటి 2014 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన తోట చంద్రశేఖర్ పై లక్షఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఒ్రీబనీ ఖీవజీట - విషాదం.. ఆరుగురు సజీవదహనం ఇద్దరు కుమారులను కోల్పోవడంతో... ఇక గత ఎన్నికల్లో కోటగిరి శ్రీధర్ పై 1. 65 లక్షల ఓట్ల భారీ తేడాతో ఓడిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయాక మూడేళ్లపాటు మాగంటి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మాగంటికి గత ఏడాది కాలంలో తన ఇద్దరు కుమారులను కోల్పోవడం వ్యక్తిగతంగా ఆయనకు పెద్ద లోటే అని చెప్పాలి. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా ఉన్న మాగంటి పెద్ద కుమారుడు రాంజీ, రెండో కుమారుడు రవీంద్రనాథ్ చౌదరి ఇద్దరు నెలల వ్యవధిలోనూ మృతిచెందారు. కుమారుల మరణంతో బాగా కుంగిపోయిన తర్వాత ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పేస్తారనే అందరూ అనుకున్నారు. అయితే గత ఐదారు నెలలుగా మాగంటి బాగా యాక్టివ్ అవ్వడంతో పాటు ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ కేడర్‌కు దగ్గరవుతున్నారు. పార్టీ కార్యకర్తలకు, కార్యక్రమాలకు సాయం చేస్తూ నిత్యం నియోజకవర్గంలో తిరుగుతూనే వస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏలూరు ఎంపీగా తానే పోటీ చేస్తానని ఆయనే బహిరంగ ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే పార్లమెంటు పరిధిలో బాబుకు వ్యతిరేకంగా కొందరు గ్రూపులు కడుతుంటే వారికి ఓపెన్‌గానే వార్నింగ్‌లు ఇస్తూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది నేనే.. అడ్డెవరు అన్నట్టుగా మాట్లాడుతున్నా.. మాగంటి విషయంలో చంద్రబాబు ఆలోచన మరోలా ఉంది. అయితే వయస్సు ప్రభావంతో మాగంటి గతంలో ఉన్నంత యాక్టివ్‌గా ఉండడం లేదు. ఇటు వచ్చే ఎన్నికల్లో ఆర్థిక అంశం కీలకం కావడంతో ఏలూరుకు సామాజికంగాను, ఆర్థికంగాను బలమైన అభ్యర్థి అవసరం అన్నదే చంద్రబాబు ఆలోచన. పార్టీ భవిష్యత్తు అవసరాలతో పాటు యువత, కొత్త నేతలకు ప్రాధాన్యం ఇచ్చే ఉద్దేశంతో చంద్రబాబు ఏలూరు నుంచి మాగంటిని తప్పించాలని దాదాపు డిసైడ్ అయిపోయారు. పార్టీ కేంద్ర కార్యాలయ నేతలు, సీనియర్ నేతల అంతర్గత చర్చల్లో ఈ విషయం బయటకు వచ్చింది. ఇటీవల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు గా బాబు ఇష్యూను క్లోజ్ చేసేయమని ఓ మాజీ మంత్రికి సూచించినట్టు తెలిసింది. సదరు మాజీ మంత్రి మీరే ఈ విషయాన్ని మాగంటి దృష్టికి తీసుకువెళితే మంచిదని చెప్పారు. రేపో మాపో చంద్రబాబు మాగంటిని పిలిచి ఆయనకే ఈ విషయాన్ని చెప్పనున్నారు. బాబు అనుభవం, మచ్చలేని ఆయన రాజకీయ చరిత్ర నేపథ్యంలో ఆయన సేవలను పార్టీ కోసం వాడుకోవాలని కూడా చంద్రబాబు నిర్ణయించారు. బాబు ప్లేసులో కొత్త అభ్యర్థి ఎవరంటే...? మాగంటి పక్కన పెట్టేయడం దాదాపు ఖరారైపోయింది. ఆయన స్థానంలో వచ్చే ఎన్నికల్లో ఏలూరు లోక్‌సభ నుంచి టీడీపీ తరఫున మాగంటి సమీప బంధువు కొమ్మారెడ్డి రాంబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. చంద్రబాబు కూడా ఆయన నాయకత్వంపై నమ్మకంతోనూ, ఇష్టంగా ఉన్నారు. ఇక గత ఎన్నికలకు ముందు కేంద్ర మాజీ మంత్రి బోళ్ల బుల్లిరామయ్య మనవడు బోళ్ల రాజీవ్ ఈ సీటు ఆశించారు. అయితే ఎన్నికల తర్వాత రాజీవ్ పూర్తిగా సైలెంట్ అయిపోవడంతో ఇప్పుడు ఆయన వైపు చాలా మంది జిల్లా పార్టీ నేతలు కూడా మొగ్గు చూపని పరిస్థితి. ఇక మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్‌రావు పేరు కూడా పరిశీలనలో ఉంది

# ప్లాస్టిక్ వద్దు బయో ప్లాస్టిక్ ముద్దు: ఆలయ చైర్మన్



బేతంచర్ల,: బేతంచర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో ఉన్న వ్యాపారులు ప్లాస్టిక్ వాడుతున్నారని, ప్లాస్టిక్ నిరోధించాలని ఆలయ ఈ.వో పాండురంగారెడ్డి, చైర్మన్ సీత రామచంద్రుడు శనివారం నాడు నిర్వహించిన వ్యాపారుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని కొన్ని సంవత్సరాల తరబడి ప్లాస్టిక్ భూమిలో కరగదని దాని ద్వారా ఎన్నో దుష్ప్రభావాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రత్యామ్నాయంగా జుట్టు బ్యాగులను, ప్రభుత్వము ఆమోదించిన బయో ప్లాస్టిక్ మాత్రమే వాడాలని ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ సంచులు వాడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయంలో నిర్వహిస్తున్న దుకాణదారులు పాల్గొన్నారు.

# 20న విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలి

.-ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ పిలుపు.

నెల్లూరు,( డిసెంబర్ 17 శనివారం).విద్యారంగ సమస్యలపై ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బందును విజయవంతం చేయాల్సిందిగా ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. స్థానిక ప్రెస్ క్లబ్లో శనివారం విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్ షఫీ హారన్ మాట్లాడుతూ అన్ని రంగాలలో రాణించగలరనే విషయాన్ని విస్మరిస్తూ పాఠశాలల్లో బుక్స్ పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పాఠశాల




ప్రారంభించి ఎనిమినెలలు కావస్తున్న ఇప్పటివరకు అచ్చు పుస్తకాలు పంపిణీ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. విద్యా ప్రాముఖ్యతను రాష్ట్ర ప్రభుత్వం పాలకులు, విద్యాశాఖ అధికారులు గుర్తించడం లేదని ఆవేదన చెందారు. జిల్లా పరిపాలన అధికారులతో పాటు డీఈఓ ఎంఈఓ తదితర విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. కాలేజీలలో ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయడంలో పూర్తిస్థాయిలో విద్యాశాఖ విప్లవం చెందిందని తన ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాలకులు విద్యాశాఖ అధికారులు స్పందించి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికై ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ విద్యార్థుల విద్యాభివృద్ధికై వారి భవిష్యత్తు ప్రణాళిక దృష్ట్యా ఫీజ్ రెయిన్బో సిమెంట్ వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యా సమస్యల పరిష్కారానికై ఈనెల 20న జరుగు విద్యాసంస్థల బందును విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కిరణ్ మనోహర్ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు మంత్రులకు వార్నింగ్


విజయవాడ, డిసెంబర్ 17, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈరోజు నిర్వహించిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఆరుగురు మంత్రులు వెనకబడి ఉన్నారని తేల్చి చెప్పారు. వారు తమ పనితీరును మార్చుకోవాలని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి ఐదు నిమిషాలు వారితో మాట్లాడితే తిరిగి గెలిచే అవకాశాలున్నాయని చెప్పారు. పదహారు నెలల సమయం ఎన్నికలకు ఉందని, అన్ని ఇళ్లకు తిరిగి వారికి మనం ఉన్నామని భరోసా ఇస్తేనే తిరిగి విజయం సాధ్యమవుతుందని తెలిపారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఆరుగురు మంత్రులు తమ పనితీరును మెరుగు పర్చుకోవాలని కోరారు. ఆ ఆరుగురు మంత్రుల్లో బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, విడదల రజనీ, గుమ్మనూరి జయరాం, గుడివాడ అమరనాథ్, సీదిరి అప్పలరాజులు ఉన్నారు. వీరు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పూర్తిగా వెనకబడి ఉన్నారని జగన్ చెప్పారు. వీరితో పాటు 26 మంది ఎమ్మెల్యేల పేర్లను కూడా ఆయన సమావేశంలో బయటపెట్టారు. దీంతో మంత్రులు ఖచ్చితంగా పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందేనని జగన్ స్పష్టం చేసినట్లు తెలిసింది.

# బ్రదర్ అనిల్ అసహనం ఎందుకో

విశాఖపట్టణం, డిసెంబర్ 17, పక్క రాష్ట్రాల్లో పుట్టి ఉంటే బాగుండేదని బ్రదర్ అనిల్ విశాఖ జిల్లా భీమిలీలో క్రిస్మస్ ప్రార్థనల సందర్భంగా దైవవాక్యంలో భాగంగా వ్యాఖ్యానించిన అంశం వైరల్ అవుతోంది. ఓ ప్రధాన దినపత్రిక ఈ విషయాన్ని హైలెట్ చేసింది. దీంతో అసలు బ్రదర్ అనిల్ కుమార్ ఏం మాట్లాడారన్నదానిపై విస్తృతంగా చర్చ నడుస్తోంది. ఆ పత్రిక ప్రకటించిన దాని ప్రకారం దైవ వాక్యం మధ్యలో ప్రతీ సారి పరోక్షంగా ప్రభుత్వంపై బ్రదర్ అనిల్ కుమార్ విమర్శలు గుప్పించారు. ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని పక్క రాష్ట్రంలో పుట్టి ఉండినా బాగుండేదని అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తమ స్వార్థం కోసం ప్రభుత్వాలు ఇచ్చే పథకాలపై ఆధారపడవద్దని ప్రార్థనలో పాల్గొన్న వారికి సూచించారు. ప్రజలను ఇలా వేధించే వారి విషయంలో దేవుడి పథకాలు వేరే ఉంటాయని కూడా హెచ్చరికలు చేయడం సంచలనంగా మారింది. ఇలా ప్రభుత్వాన్ని విమర్శించినప్పుడు ప్రార్థనలకు హాజరైన వారి నుంచి పెద్ద ఎత్తున స్పందన రావడం అందరిలోనూ ఆశ్చర్యం కలిగించింది. బ్రదర్ అనిల్ కుమార్.. వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల భర్త. షర్మిలకు, జగన్ మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. ఈ క్రమంలో బ్రదర్ అనిల్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. అయితే బ్రదర్ అని ఏపీ ప్రభుత్వంవైఎస్ షర్మిల భర్త బ్రదర్ అనిల్ కుమార్ విజయవాడ, విశాఖల్లో క్రైస్తవ సంఘాలతో సమావేశం పెట్టి తనపై పార్టీ పెట్టాలనే ఒత్తిడి చాలా ఎక్కువగా ఉందని చెప్పుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఆయన ఏపీలో పలు చోట్ల సమావేశాలు నిర్వహించారు. ఆ సందర్భంగా కూడా ప్రభుత్వంప విమర్శలు చేశారు. క్రిస్టియన్ మైనారిటీలు చాలా సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అనిల్ తెలిపారు. జగన్ గెలుపు కోసం శ్రమించిన వారంతా ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. వారి సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. వాటిని తెలుసుకునేందుకు కొందరితో సమావేశమైనట్టు అప్పట్లో చెప్పారు. బ్రదర్ అనిల్ విమర్శలు కూడా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్నాయి. ఆయనతో భేటీకి వచ్చిన నేతలు కూడా నేరుగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. తాము చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని.. వాటిని వివరించేందుకు జగన్ ప్రభుత్వం సమయం ఇవ్వడం లేదని గోడు వెళ్లబోసుకున్నారు. ఆ తర్వాత ఏమయిందో కానీ.. ఆయన సైలెంట్ అయ్యారు. మళ్లీ ఇప్పుడు ఏపీలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ప్రార్థనా కూటములకు వచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. షర్మిల తెలంగాణలో రాజకీయ పార్టీ పెట్టి అక్కడే పని చేసుకుంటున్నారు. ఆమెకు తెలంగాణ రాజకీయాలు కన్నా ఏపీ రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందని చాలా మంది సలహాలిస్తున్నారు. షర్మిల అంటే ఏపీలో రాజకీయాలు చేసుకోవాలన్న అభిప్రాయం ఎక్కువ మంది

# టీడీపీ నాయకులపై దాడులు సమంజసం కాదు టిడిపి నేత ఆర్.శ్రీనివాస రెడ్డి

కడప సిటి డిసెంబర్ 17:( ఉదయం న్యూస్) మాచర్లలో దాడి చేసిన వైసీపీ గూండాలను వదిలేసిన పోలీసులు టీడీపీ కార్యకర్తల పై లాఠీ ఛార్జ్ చెయ్యడం దారుణమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు శనివారం ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూమాచర్ల నియోజకవర్గంలో వైసీపీ రౌడీ మూకలు పోలీసుల సహకారంతో మరోసారి టీడీపీ శ్రేణులపై దాడికి పాల్పడటం దారుణమన్నారు.మాచర్ల టీడీపీ ఇంఛార్జ్‌జూలకంటి బ్రహ్మారెడ్డిని అదుపులోకి తీసుకోవడం పోలీసులు వైసీపీకి కొమ్ముకాయడమన్నారు. మాచర్ల లో టీడీపీ నేతలపై, టీడిపి కార్యాలయంపై వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అందుకే ఎన్నికలు ఏడాది ఉండగానే వైసీపీ గూండాలు దాడులు, విధ్వంసాలతో ప్రజల్ని భయపెడుతున్నారన్నారు.వైసీపీ అరాచక పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలయిందన్నారు.అధికారమదంతో ఇప్పుడు వైసిపి చేస్తున్న అరాచకాలకు త్వరలో మూల్యం చెల్లించక తప్పదని అన్నారు.టీడీపీ వర్గీయుల కార్లు తగలబెట్టి దాడులకు పాల్పడిన వైసీపీ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. వైసీపీ రౌడీ మూకల దాడిలో గాయపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇస్తామన్నారు



# 60 మందికి సీరియస్ వార్నింగ్

విజయవాడ, డిసెంబర్ 17, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పనితీరు మార్చుకోని ఎమ్మెల్యేలపై సీఎం జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపడని నేతలకు సీఎం చివరి వార్నింగ్ ఇచ్చారు. మార్చి లోపు పనితీరు మెరుగుపరుచుకోవలని మార్చ్ తర్వాత టిక్కెట్లు ఖరారు చేస్తామన్నారు. పని తీరు మెరుగుపడకపోతే నిర్దాక్షిణ్యంగా పక్కన పెడతామన్నారు. సామాజిక పెన్షన్లు ఇచ్చేటప్పుడు వాలంటీర్ లతో పాటు సచివాలయ కన్వీనర్లు కూడా హాజరు అవ్వాలని.. కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పి పెన్షన్ ఎంత పెరిగింది వివరించాలని జగన్ ఆదేశించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. 32 మంది ఎమ్మెల్యేలు తక్కువ రోజులు పాల్గొన్నారని, రానున్న రోజుల్లో వారు మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు. ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఎవరూ అలక్ష్యం చేయొద్దు. మార్చి నాటికి పూర్తిస్థాయి నివేదికలు తెప్పిస్తానని సీఎం అన్నారు.మంత్రుల తీరుపై కూడా సీఎం జగన్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలు?సతోంది. వెనుక బడిన 32 మంది జాబితాలో మంత్రులైన గుమ్మనూరు జయరాం. విడదల రజిని, జోగి రమేష్, సిదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాథ్ ఉన్నారు. ఈ వంద రోజులు పార్టీకి చాలా ముఖ్యమైన రోజులని సీఎం జగన్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.గడప గడప కు కార్యక్రమం ప్రజల దగ్గరకు వెళ్లడమే.. ఈ మూడేళ్ళలో ఆయా కుటుంబాల్లో వచ్చిన మార్పులు వివరించడం కోసమే గడప గడపకు వెళ్తున్నామని ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేలు ది పెద్ద పాత్ర..ప్రజాస్వామ్యం లో ఎమ్మెల్యేలు కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఇది కాలేజి కాదు అందరూ నాయకులే ..సీఎం జగన్ కూడా ఇదే చెప్పారన్నారు. చేసే పని సిన్సియర్ గా చెయ్యమని సీఎం జగన్ చెప్తారని.. పార్టీ అంతర్గతంగా 175 స్థానాలు గెలిచే విధంగా చెప్పే ప్రయత్నమే ఈ సమావేశం అని వివరించారు. గడప గడప పెర్ఫార్మన్స్ అనడం కంటే ప్రజల దగ్గరకు వెళ్లడమే ఎజెండా... గడప గడప కూడా ఎమ్మెల్యేల ఫైనల్ పెర్ఫార్మెన్స్ లో ఒక భాగం ఇది సర్వే ల్లో కూడా వస్తుందని విశ్లేషించారు. ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని సీఎం చెప్పారని మాజీ మంత్రి కన్నబాబు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు ప్రజలకు వివరించాలని, సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్ల నియామకం త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారని కన్నబాబు అన్నారు. "గృహ సారథుల నియామకం కూడా జరగాలి. దాని వ్యవస్థీకృతం చేయాలని సీఎం చెప్పారు. గడప గడపకు కార్యక్రమంపై నిర్లక్ష్యం వద్దని సీఎం చెప్పారు. కొందరు ఎమ్మెల్యేలు తక్కువ రోజులు గడప గడప చేశారు. మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే మార్చిలో వర్క్‌షాప్ ఉంటుందని చెప్పారు. ఈలోగా వెనుకబడిన వారి పనితీరు మార్చుకోవాలని సూచించారు." అని కన్నబాబు తెలిపారు. రోజుకు 6 గంటల పాటు ప్రజల్లో ఉండాలి మార్చిలోగా పనితీరు మెరుగుపరచుకోండి,లేదంటే కఠిన నిర్ణయాలు తప్పవు...పార్టీ నేతలకు సీఎం జగన్ ఇచ్చిన వార్నింగ్..ఒకరు కాదు...ఇద్దరు కాదు...ఏకంగా 60 మంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి నుంచి ఓ వైపు సంక్షేమ పథకాలు,మరోవైపు గడప గడపకూ మన ప్రభుత్వంలో తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేసారు. గడప గడపకూ మన ప్రభుత్వంపై జరిగిన వర్క్ షాప్‌లో ఇన్‌సైడ్ వివరాలు ఇవే. గడప గడపకూ మన ప్రభుత్వంపై వర్క్ షాప్ లో మరో సారి నేతల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు వైసీపీ చీఫ్ జగన్. రోజుకు 6 గంటల పాటు ప్రజల్లో ఉండాలని చెప్పినప్పటికీ...కేవలం రెండు నుంచి మూడు గంటలు మాత్రమే కార్యక్రమంలో పాల్గొంటున్నారని మండిపడ్డారు. మరి కొంతమంది పూర్తిగా పాల్గొనకుండా దాటవేశారు. ఈ జాబితాలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు,ఇంచార్జిలు కూడా ఉన్నారు.మంత్రులు అప్పలరాజు,గుడివాడ అమర్నాధ్,జయరాం,విడదల రజని,అంబటి తో పాటు దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్,నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు, కందుకూరు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి, హిందూపురం ఇంచార్జి ఇక్బాల్ కూడా ఉన్నారు. మార్చి నెలాఖరు వరకూ పనితీరు మెరుగుపడాలని . లేదంటే తన నిర్ణయం తప్పదని హెచ్చరించారు.సచివాలయాల కన్వీనర్లుగా ఎమ్మెల్యేలకు ఇష్టం వచ్చిన వారిని నియమించుకోవచ్చని సూచించారు.ఈనెల 21 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యేల ద్వారా ట్యాబ్‌ల పంపిణీ మొదలవుతుందన్నారు. పగలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని...సాయంత్రం గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలని జగన్ సూచించారు. వచ్చే నెల ఒకటి నుంచి పెన్షన్ల పంపిణీలో వారం రోజుల పాటు ఎమ్మెల్యేలు ఏదో ఒక మండలంలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో కనీసం రెండు రోజులు.. రోజుకు కనీసం 6 గంటల పాటు తిరగాల్సిందేని మరోసారి స్పష్టం చేసారు జగన్..ప్రతి ఇంట్లో కనీసం 5 నిమిషాలు గడిపి, వారికి ప్రభుత్వం వల్ల కలిగిన ప్రయోజనాలు వివరించాలన్నారు.

రాష్ట్రంలో పేదవారికి -పెత్తందార్లకు మధ్య యుద్ధం జరుగుతుందన్న సీఎం...మనకు ఓటేయని వారి ఇంటికి కూడా ఖచ్చితంగా వెళ్లాలని చెప్పారు.ఇక్కడే జగన్ మరికొన్ని విషయాలు కూడ గుర్తు చేశారు.గత ఎన్నికల్లో ప్రతిపక్ష అభ్యర్థికి వైసీపీ నుండి గెలిచిన అభ్యర్థికి ఎక్కువ ఓట్ల మెజార్టి లేదని వివరించారు. ఇందులో భాగంగా కొన్ని నియోజవర్గాల్లో ఓటింగ్ శాతం గురించి జగన్ లెక్కలు తో సహ వివరించారు.ఇప్పుడు మూడున్నర సంవత్సరాల తరువాత ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల సర్వే వివరాలు కూడ ప్రస్తావించటం విశేషం,.ఇదే సమయం జగన్ తాను నిర్వహించిన సమావేశంలో చిన్న సెంటిమెంట్ టచ్ కూడ ఇచ్చారు.తాను చేస్తున్న కార్యక్రమాలు,సర్వేలు...ఎవరి కోసమో కాదని మనందరం తిరిగి సభలో ఉండాలన్న ఆలోచనలో నుండి మాత్రమే పెట్టిందని జగన్ అన్నారు.175 స్దానాల్లో ఉన్న ఎమ్మెల్యేలు,ఇంచార్జ్ లలో ఏ ఒక్కరినీ మార్చాలనే ఉద్దేశం తనకు లేదన్న జగన్, అందరినీ మరోసారి చట్ట సభల్లో చూడాలని ఉందన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే మాత్రం చర్యలు తప్పవని కూడ జగన్ అన్నారు. మనందరం ఎంత కసితో పని చేస్తామో, కమిట్ మెంట్ కూడ అంతకన్నా ఎక్కువ ఉండాలన్నారు. గడప...గడప అంటే మార్నింగ్ ,ఈవినింగ్ వాకింగ్ లా కాకుండా,ప్రతి గడపలో ఉన్న కుటుంబ సభ్యులును మన ఇంటిలో మనిషిగా భావించి వారితో సంభాషించాలని,వారి మనస్సులోకి వెళ్ళగలిగితే,మరో పార్టికి చెందిన నేత వెళ్లినా కూడ వారికి మనమే గుర్తుకు వచ్చేలా ఉండాలని జగన్ అన్నారు.

## నేడు అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం

అంతర్జాతీయ వలసదారుల దినోత్సవాన్ని డిసెంబర్ 18 ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. వలసదారుల రక్షణ చట్టాలు మరియు హక్కుల గురించి అవగాహన పెంచడం అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. 1997 నాటికి కొన్ని ఆసియా వలస సంస్థలు డిసెంబర్ 18 ను వలసదారుల హక్కులు, రక్షణ మరియు గౌరవాన్ని గుర్తించే రోజుగా గుర్తించాయి. 2000 డిసెంబర్ 4 న యుఎన్ జనరల్ అసెంబ్లీ ప్రపంచ వ్యాప్తంగా అంతర్గత మరియు అంతర్జాతీయంగా వలస వెళ్తున్న పౌరులందరి కోసం డిసెంబర్ 18 ను అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా ప్రకటించింది. డిసెంబర్ 18నే ఎందుకు..ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పెరుగుతున్న వలసలను పరిగణనలోకి తీసుకున్న ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ 1990 డిసెంబర్ 18న జరిగిన సమావేశంలో వలసకార్మికులు, వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అందువల్ల డిసెంబర్ 18న అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా జరుపుకుంటాము.

## నేడు గోవా విముక్తి దినం

### -పోర్చుగీసు పాలన నుండి గోవా ను విముక్తి చేసిన భారత సాయుధ దళాలు

భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 19న గోవా విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటారు. 450 సంవత్సరాల పోర్చుగీసు పాలన తరువాత 1961లో గోవాను భారత సాయుధ దళాలు విముక్తి చేసిన రోజును ఇది గుర్తు చేస్తుంది. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు గోవా ఇంకా పోర్చుగీసు పాలనలో నే ఉంది. పోర్చుగీసు వారు గోవా, ఇతర భారత భూభాగాలపై తమ పట్టును వదులుకోవడానికి నిరాకరించారు. పోర్చుగీసుతో అనేక విఫల చర్చలు మరియు దౌత్య ప్రయత్నాలు తరువాత, భారత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, సైనిక జోక్యం ఒక్కటే మార్గంగా నిర్ణయించారు.భారత నౌకాదళ సమాచారం ప్రకారం, భారత దళాలు స్వల్ప ప్రతిఘటనతో డిసెంబర్ 19న గోవా భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాయి మరియు పదవీచ్యుత గవర్నర్-జనరల్ మాన్యుయేల్ ఆంటోనియో వాసాలో ఇ సిల్వా ఈ ప్రాంతంలో పోర్చుగీసు పాలనను అంతమొందించడానికి లొంగుబాటు సర్టిఫికేట్ పై సంతకం చేశారు. దీంతో భారత్ పూర్తిగా పరాయి పాలన నుంచి విముక్తి పొందాడు. "గోవా, డామన్ మరియు డయ్యూ ప్రాంతాల విముక్తి కోసం భారత నౌకాదళం చేపట్టిన "ఆపరేషన్ విజయ్" లో 1961 డిసెంబర్ 19న తమ ప్రాణాలను త్యాగం చేసిన ఏడుగురు యువ నావికులు మరియు ఇతర సిబ్బంది జ్ఞాపకార్థం గోమంతక్ వద్ద భారత నౌకా గోమంతక్ వద్ద యుద్ధ స్మారకం నిర్మించబడింది".గోవా విమోచన దినోత్సవం సందర్భంగా గోవాలో ఘనంగా ఉత్సవాలు, ఉత్సవాలు గోవాలో ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని మూడు వేర్వేరు ప్రాంతాల నుంచి టార్చ్ లైట్ ఊరేగింపు ను వెలిగించారు, చివరికి ఆజాద్ మైదాన్ లో అందరూ సమావేశం అయ్యారు. గోవా ను స్వాధీనం చేసుకోవడంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పిస్తారు.

## పాపికొండల కోసం పర్యాటకం ప్యాకేజీ

రాజమండ్రి, డిసెంబర్ 17,పర్యాటకానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లో కొదవ లేదు. పుణ్య క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు మాత్రమే కాదు మనసు దోచుకునే అందమైన ప్రకృతి సౌందర్యం మన తెలుగు రాష్టాల సొంతం. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది తెలంగాణలోని భద్రాచలం, ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం మధ్య లాంచీ ప్రయాణం గురించే. జర్నీ టైమ్ లో వచ్చే పాపి కొండలు, గంభీరంగా సాగిపోయే గోదావరి అందాలు చూసేందుకు రెండు కళ్లూ చాలవు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకులకు అదిరిపోయే న్యూస్ చెప్పింది. పాపికొండల విహార యాత్రకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి శాఖ (ఏపీటీడీసీ) స్పెషల్ ప్యాకేజెస్ ను ప్రకటించింది. పండుగ సమయాలు, సెలవు రోజుల్లో కుటుంబంతో కలిసి విహరించేలా ప్లాన్ చేసింది. ఒకటి, రెండు రోజుల టూర్‌లను రాజమహేంద్రవరం, పోచవరం, గండి పోచమ్మ ప్రాంతాల నుంచి సిద్ధం చేసింది. ఈ మేరకు ఏపీటీడీసీ కాకినాడ డివిజనల్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు.రాజమహేంద్రవరం, గండి పోచమ్మ నుంచి పాపికొండలు వెళ్లే వారు సెల్ : 98486 29341, 98488 83091, పోచవరం నుంచి పాపికొండలు వెళ్లే వారు సెల్ : 63037 69675 నంబర్ కు సంప్రదించాలని కోరారు. రాజమహేంద్రవరం నుంచి పాపికొండలు ఒక రోజు పర్యటనకు ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు యాత్ర కొనసాగుతుంది. పెద్దలు ఒక్కొక్కరికి రూ.1,250, చిన్నారులు ఒక్కొక్కరికి రూ.1,050 చార్జీగా నిర్ణయించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం శాఖాహార భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇస్తారు. రెండు రోజుల పర్యటనలో రాజమహేంద్రవరం నుంచి పాపికొండలకు ఉదయం 7.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 7.30 గంటలకు తిరిగి వస్తారు. పెద్దలకు రూ.3,000, పిల్లలకు రూ.2,500 చార్జీపోచవరం నుంచి పాపికొండలకు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒకరోజు, రెండు రోజుల పర్యటనలు ఉన్నాయి. గండి పోచమ్మ నుంచి ఒక రోజు పర్యటన కు ఉదయం 9.30 గంటలకు బయలుదేరి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. పెద్దలకు రూ.1,000, పిల్లలకు రూ.800 చార్జీ. రెండు రోజుల పర్యటన ఉదయం 7.30 గంటలకు స్టార్ట్ అయ్యి.. మరుసటి రోజు సాయంత్రం 7.30 గంటల వరకు ఉంటుంది. పెద్దలకు రూ.2,500, పిల్లలకు రూ.2,000 చార్జీ.

## గుజరాత్ ప్లాన్ అమలులో జగన్



విజయవాడ, డిసెంబర్ 17,ప్రధాని మోదీ బాటలోనే ఏపీ సిఎం జగన్ వెళ్తున్నారా ? విపక్షాలన్నీ ఏకమైనా సింగిల్ గానే ఎన్నికల బరిలోకి వైఎస్‌ఆర్‌సీపీ అధినేత వెళ్లడం వెనక ఉన్న ధీమా ఏంటీ ? ఎన్నికల టైమ్ లో ఫిరాయింపు నేతలు ఎంతమంది ఉంటారు ? జగన్ స్ట్రాటజీ ఏంటన్నదిపైనే ప్రధాన చర్చ. ఏపీలో ఇంకా అసెంబ్లీ ఎన్నికలకు టైమ్ ఉన్నా ఇప్పుడే ఎన్నికలన్నట్లు వాతావరణం కనిపిస్తోంది. త్వరలోనే విపక్షాలన్నీ జనాల్లోకి వెళ్లేందుకు రెడీ అవుతున్నాయి.వారాహి రథయాత్ర ద్వారా జనసేన అధినేత, పాదయాత్ర ద్వారా టిడిపి యువనేత లోకేష్ ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో వైసీపీలోని అంతర్గత కుమ్ములాటలకు బ్రేక్ పెట్టేందుకు ఏపీ సిఎం జగన్ సిద్ధమయ్యారు. ఎన్నికలయుద్ధంలో ఎలా గెలవాలన్న దానిపైనా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంతో రానున్న ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ వైసీపీలో వర్గ పోరు రోజురోజుకి ఎక్కువైపోతోంది. ఏ జిల్లాలో చూసినా ఇదే తీరు. దీంతో జగన్ రంగంలోకి దిగక తప్పలేదు. జిల్లా సమీక్షల పేరుతో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, పార్టీ క్యాడర్ తో జగన్ భేటీ అవడంతో పాటు క్లాస్ తీసుకుంటున్నారన్న వార్తలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కుమ్ములాటలకు చెక్ పెట్టకపోతే మీ రాజకీయభవిష్యత్ కి చెక్ పెడతానని నిర్మొహమాటంగా నేతలకు చెప్పడమే కాదు పనితీరు సరిగ్గా లేకపోతే టిక్కెట్ ఆశించవద్దని ముందుగానే హెచ్చరిస్తున్నారట. అంతేకాదు ప్రజా సమస్యలపై ఫోకస్ చేయకుండా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని కూడా స్పష్టం చేశారట. వాలంటీర్ల వ్యవస్థతో ముందుకు సాగుతూ ఈ 16 నెలల పాటు ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలను తీర్చుస్తూ ఉంటే గెలుపు ఖాయమని చెప్పారట. వచ్చే ఎన్నికల్లో తన టార్గెట్ ప్రతిపక్షం లేకుండా చేయాలన్నదేనని స్పష్టం చేసిన జగన్ మీరు కూడా అదే కసితో పనిచేయాలని చెబుతూ పలు సూచనలు, సలహాలు ఇచ్చారట. జగన్ తీరుని చూసిన వాళ్లు ప్రధాని మోదీని గుర్తు చేసుకుంటున్నారట. గుజరాత్ ఎన్నికల్లో మోదీ-షాలు ఇదే వ్యూహాన్ని అమలు చేయడంతో భారీ మెజార్టీతో అధికారాన్ని అందుకున్నారు. 31 నియోజకవర్గాల్లో బీజేపీ బలహీనంగా ఉంది. ఎన్నికలకు ముందు ఆ నియోజకవర్గాలను గుర్తించి అక్కడి సమస్యలను తీర్చడంతో పాటు ప్రజా వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వడంతో గుజరాత్ లో మళ్లీ బీజేపీనే పాగా వేసింది. ఇప్పుడు జగన్ కూడా అదే రూట్లో వెళ్తూ మరోసారి అధికారాన్ని అందుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్యేల పనితీరుని బట్టే సీటు ఇస్తానని చెప్పడం, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వడం చేస్తున్నారు. ఇలా చేసుకుంటూ పోతే వచ్చే ఎన్నికల్లోనూ తిరిగి వైసీపీదే గెలుపు అని రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు. పథకాలు, సంక్షేమంతో పాటు వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించే అంశాలపై ఇప్పటికే జగన్ ఫోకస్ చేశారు. ప్రత్యేకహోదా, రాజధానిని మరిపించేలా ఆ మేనిఫెస్టో ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో కూడా నవరత్నాలతో పాటు మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు పర్చమనే విషయాన్ని పదే పదే ప్రజలు వివరించాలని జగన్ థింక్ ట్యాంక్ నిర్ణయించిందంట. ప్రజలకు కావాలసిన అవసరాలు తీర్చుతున్న ప్రభుత్వం, పేదల ప్రభుత్వం, బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమనే సంకేతాలను పంపించాలన్నదే జగన్ ఆలోచనగా తెలుస్తోంది. ఇదే ఫ్లో లో వెళ్తే 175 గ్యారెంటీ అనే నమ్మకంతో జగన్ అండ్ టీం ఉన్నట్లుగా అనిపిస్తోంది.

## ప్రజల పన్నులను, ఆస్తులను దోచుకుంటున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

### ద్వారంపూడి వల్ల అభివృద్ధి శూన్యం

### మాజీ ఎమ్మెల్యే వనమాడి విమర్శ

కాకినాడ, డిసెంబర్ 17 కాకినాడ నగర ప్రజలు చెల్లిస్తున్న పన్నులను, ప్రభుత్వ ఆస్తులను సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి దోచుకుంటున్నారని అతని వల్ల కాకినాడలో అభివృద్ధి ఏం లేదని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) విమర్శించారు. కాకినాడ ప్రజలు చెల్లించిన పన్నులతో కాకుండగా కాకినాడ పోర్టు లోని 337 ఎకరాల భూమిని పదిహేను వందల కోట్లకు తాకట్టు పెట్టి వేరే ప్రాంతానికి తరలించుకు పోతున్నారని చెప్పారు. శనివారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వనమాడి విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ కాకినాడ అభివృద్ధి కోసం ద్వారంపూడి ఒక్క రూపాయి నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి తేలేక పోయారని కాకినాడ నగర ప్రజలు కడుతున్న పన్నులను దుర్వినియోగం చేసి అందులో లాభాలు పొందుతున్నారన్నారు. అలాగే కాకినాడ పోర్టునకు చెందిన 337 ఎకరాలను భూమిని 13 ఏళ్లకు తాకట్టు పెట్టి ఆ రుణాన్ని వేరే చోట పనులు చేయించి దాన్ని తిరిగి కాంటాక్ట్ ద్వారా దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కాకినాడ పోర్టు అభివృద్ధికి, వచ్చే పరిశ్రమల కోసం ఆ భూమిని వినియోగించుకోవాలి గాని ఇలా తాకట్టు పెట్టడం ఏంటి అంటూ వనమాడి ద్వారంపూడిని ప్రశ్నించారు. అవినీతి చేయడం, అక్రమాలకు పాల్పడడమే తప్పా నగర అభివృద్ధిపై ముందు చూపులేని వ్యక్తి ఎమ్మెల్యే కావడం నగర ప్రజల దురదృష్టకరమన్నారు. కాకినాడ నగరాభివృద్ధి చేయకుండా అతను వ్యవహారిస్తున్న తీరు దాచుకో దోచుకో అనే చందంగా ఉందన్నారు. కాకినాడ నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతమవుతున్నయని దీనికి ఎమ్మెల్యే ద్వారంపూడికి కాకినాడ అర్బన్ తహశీల్దారు వైహెచ్‌ఎస్ సతీష్ కారణమన్నారు. దొంగ పట్టాలు ఇవ్వడం, భూములు దుర్వినియోగానికి పాల్పడిన ఆ తహశీల్దార్పై తాము కేసులు వేసామని త్వరలోనే ఆయన సస్పెండ్ అవుతారని కొండబాబు చెప్పారు. ఇప్పటికే సతీష్ అధికారులతో పాటు ఎవరికీ కనిపించకపోయినా ఎమ్మెల్యే ద్వారంపూడి ఇంట్లో సురక్షితంగా ఉంటున్నారన్నారు. ఎమ్మెల్యే నగరంలో గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో తిరుగుతున్నాడని అతను నాలుగు వైపులా తనకు చెందిన రౌడీలను కాపలాగా పెట్టుకున్నారని కొండబాబు చెప్పారు.

# ప్రతి నలుగురిలో ఒకరు డాక్టర్

శ్రీకాకుళం, డిసెంబర్ 17, సిక్కోలు నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేస్తున్న వైద్యుల్లో పలువురు శ్రీకాకుళం జిల్లావాసులు కనిపిస్తారు. వారిని కదిలిస్తే ప్రతి చోటా కనీసం ఒక్కరైనా తమది ఫలానా గ్రామం అంటూ ఒకే ఊరి పేరు చెబుతారు. ఇలా దేశమంతటా సేవలందిస్తున్న వైద్య నారాయణుల శాశ్వత చిరునామా శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలానికి చెందిన గ్రామం కణుగులవలస. ఒకప్పుడు నాటు వైద్యంపైనే ఆధారపడిన ఈ గ్రామంలో నేడు ప్రతి నాలుగు ఇళ్లలో ఒకరు వైద్య వృత్తిలో ఉండటం విశేషం. గతంలో ఎవరైనా తీవ్ర అనారోగ్యానికి గురైతే బతికి బట్టకట్టడం దైవాధీనం అన్నట్లుండే ఈ గ్రామస్తులు వైద్య శిబిరాలు వంటి వాటితో ఇతరు లకు వైద్య సేవలు అందించే స్థితికి ఎదిగారు.వైద్యో నారాయణో హరి అంటారు పెద్దలు. అంటే వైద్యం చేసే వారు సాక్షాత్తూ నారాయణుడితో సమానం అని. మరి ఊరంతా అలాంటి వైద్యులే ఉంటే. ఆ ఊరిని వైకుం కమే ఆనాలేమో. ఆలాంటి ఓ గ్రామమే కణుగుల వలస. ఈ ఊరి పేరు చెబితే వెంటనే గుర్తుకొచ్చేది డాక్టర్లు, డాక్టర్లు అంటే ఆర్ఎంపీ, పీఎంపీ అనుకుంటే పొరపాటే. ఊరు ఊరంతా దాదాపు వైద్య వృత్తిలోనే స్థిరపడ్డారు. శ్రీకాకుళం రిమ్స్ నుంచి ఢిల్లీ ఎయిమ్స్ వరకు ఈ ఊరికి చెందిన ఒక్కరైనా డాక్టర్‌గా ఉన్నారు. చదివితే ఎంబీబీఎస్ చదవాలన్నది అక్కడి యువత టార్గెట్. ఒకరినొకరు ఆదర్శంగా తీసుకుని కన్న ఊరిని డాక్టర్ల గ్రామంగా మార్చేశారు. వైద్యంపై అమిత ప్రేమ. కణుగువలస గ్రామం ఆమదాలవలస నియోజకవ ర్గంలోనే కాదు జిల్లాలోనే పేరెన్నిక గల గ్రామం. ఆ గ్రామానికి చెందిన విద్యార్థులు వైద్య విద్యలో సత్తా చాటి ఆదర్శంగా నిలుస్తున్నారు. కృషి పట్టుదలతో తాము కోరుకున్న స్థానాలను అధిరోహిస్తున్నారు. ఒకరికొకరు సహకరించుకుని ఏకంగా గ్రామాన్నే ఆదర్శంగా నిలబెడుతున్నారు.గ్రామ పొలిమేరలో ఓ డాక్టర్ విగ్రహం దర్శనమిస్తుంది. 2014లో రాజమండ్రిలో జరిగిన ప్రమాదంలో యువ డాక్టర్ బెండి సతీష్ దుర్మరణం చెందారు. ఆయనకు గుర్తుగా గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేశారు. వైద్య విద్యపై ఉన్న మక్కువతోనే చనిపోయిన వ్యక్తికి విగ్రహం ఏర్పాటు చేశామని గ్రామస్తులు చెబుతుంటారు.ఆమదాలవలస పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కణుగులవలస గ్రామంలో సుమారు 100 మంది వైద్య విద్యనభ్యసించి డాక్టర్లుగా కొనసాగుతున్నారు. ఢిల్లీ ఎయిమ్స్, నిమ్స్, ఉస్మానియా, గాంధీ, కేజీహెచ్ తదితర పెద్ద మెడికల్ కళాశాలలతో పాటు దేశంలో ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలందిస్తున్నారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలన్నింటిలోనూ కణుగులవలస గ్రామానికి చెందిన వారు డాక్టర్లుగా ఉన్నారు. శ్రీకాకుళం ప్రధాన ఆస్ప త్రుల్లో ఆ ఊరి డాక్టర్లు పదుల సంఖ్యలో ఉన్నారు. సొంత గ్రామానికి తమ వంతు సహకారం అందిం. చాలనే తపన కొందరి డాక్టర్లలో ఉన్నందున గ్రామం ఏర్పాటు చేస్తూ సేవలు లో నిత్యం వైద్య శిబిరాలు అందజేస్తున్నారు. తమ ఆస్పత్రులకు వచ్చే గ్రామ స్తులకు కొందరు ఉచితంగా, మరికొందరు ఫీజు తగ్గించి వైద్య సేవలందిస్తున్నారు ఆ ఇద్దరే స్ఫూర్తి దాతలు...గ్రామంలో ఎలాంటి వ్యాధులు వచ్చినా ఒకప్పుడు నాటు వైద్యమే అక్కడ దిక్కుగా ఉండేది. గ్రామానికి చెందిన ఇద్దరు నాటు వైద్యులు వచ్చి వైద్య సేవలు అందిస్తే కొంత మందికి ఆరోగ్యం మెరుగుపడేది. మరికొందరు నాటు వైద్యం వికటించి మృత్యువాత పడేవారు. అప్పట్లో పరాస పట్టణానికి చెందిన జి.శాంతారావు అనే ఎంఎస్ సర్జన్ వద్దకు గ్రామం లోని స్థితిమంతులు వైద్యం కోసం వెళ్లేవారు. వీరి కష్టాన్ని చూసి ఆయన చేసిన సూచనలు గ్రామం లోని యువతను కదిలించాయి. మెడిసిన్ లాంటి చదువులు చదివితే గ్రామంలో వైద్య సేవలు అందించవచ్చునని, తగిన సూచనలు చేయడంతో అప్పటి యువతైన బెండి చంద్రరావు, నూక భాస్కరరావు 1970లో మొట్ట మొదటిసారిగా వైద్య చదువులు చదివి వైద్యులుగా పట్టా పొందారు. వారి తర్వాత వారి పిల్లలు వైద్య విద్యను చదివి సేవలందించారని గ్రామానికి పెద్దలు చెబుతుంటారు. అదే స్ఫూర్తితో సీనియర్లను ఆదర్శంగా తీసుకుని యువత వైద్య విద్యపై మక్కువ చూపించారు. ఒకరితో ఒకరు పోటీ పడి వైద్య చదువుల్లో ప్రతిభ చూపారు. అదే పంథాను నేటి యువత కూడా కొనసాగిస్తున్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలనే పట్టుదల ఇక్కడ తల్లిదండ్రులకు ఎక్కువ. అందుకనే తొలుత వైద్య విద్యపైన... తప్పితే ఇంజనీరింగ్, ఉపాధ్యాయ వృత్తిపైనే ఆసక్తి చూపేలా పిల్లలను ప్రోత్స హిస్తున్నారు. అనుకున్నట్టే తమ లక్ష్యాన్ని సాధించి స్థిరపడుతున్నారు.

## చిల్లకూరు స్కూలు లో పోస్టల్ స్టాంపుల ప్రదర్శన

గూడూరు ఎంతో చరిత్ర కలిగిన చిహ్నాలు దేశ నాయకుల పోస్టల్ స్టాంప్స్ గురించి నేటి తరం చిన్నారులు తెలుసుకోవడం ఎంతో అవసరమని దీనివల్ల ఎన్నో గొప్ప విషయాలు తెలుస్తాయని గూడూరు రూరల్ సిఐ దశరథ రామారావు వెల్లడించారు చిల్లకూరు లోని ప్రైవేట్ పాఠశాలలో జరిగిన స్టాంప్స్ ప్రదర్శనలో సిఐ పాల్గొన్నారు చిల్లకూరు గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా పోస్టల్ స్టాంప్స్ ఈ ప్రదర్శన నిర్వహించారు పలు రకాల స్టాంప్స్ వాటి చరిత్రను చిన్నారులకు వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రూరల్ సిఐ దశరథ రామారావు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీ పెరిగిపోయిందని గతంలో ఇతర ప్రాంతాలకు సమాచారం పంపించాలంటే లెటర్ దానికి స్టాంపు తప్పనిసరి అని గుర్తు చేశారు మన దేశ గొప్పతనాన్ని తెలియజేసే చిహ్నాలు నాయకుల చిత్రాలతో అనేక స్టాంప్స్ ఉన్నాయని వాటి చరిత్ర గురించి చిన్నారులు తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గూడూరు హెడ్ పోస్ట్ ఆఫీస్ సూపర్డెంట్ కుమార్, సురేష్ ,శ్రీకాంత్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు .

# బద్వేల్ రాజకీయాల్లో వేగం పెంచిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు తండ్రి దివంగత మాజీమంత్రి వీరారెడ్డి రాజకీయ వరసత్వాన్ని పునికి పుచ్చుకున్న బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గం రాజకీయాల్లో వేగం పెంచారు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పట్టు సాధిస్తున్నారు ఆమె కుమారుడు తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి అమ్మకు పూర్తి మద్దతుగా ఉన్నారు ఇప్పటికే ఇద్దరు నాయకులు ఏడు మండలాల్లో విస్తృత పర్యటనలు చేసి పార్టీ నాయకులను కార్యకర్తలకు కొత్త ఊపిరి పోస్తున్నారు విజయమ్మ రితేష్ కుమార్ రెడ్డిలు ఇస్తున్న ప్రోత్సాహంతో నాయకులు కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ఉన్నారు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బద్వేలు స్థానంలో విజయం సాధించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కానుకగా ఇవ్వాలని గట్టి పట్టుదలతో విజయమ్మ ఉన్నారు అందుకు తగ్గట్లుగానే నాయకులు కార్యకర్తలు ఉండడం గమనార్హం ప్రతి మండలంలో తెలుగుదేశం పార్టీకి పటిష్టమైన నాయకులు కార్యకర్తలు ఎప్పటినుంచో ఉన్నారు ఇప్పుడు వీరంతా వచ్చే ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు ప్రజలను కలుసుకోవడం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న వ్యతిరేకతను చెప్పడం ఇప్పుడు వీరి చేస్తున్నారుబద్వేలు అసెంబ్లీ స్థానాన్ని గెలిచి చంద్రబాబు లోకేష్ లకు కానుకగా ఇస్తాంబద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం బలంగా ఉంది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు స్థానాన్ని గెలిచి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు కానుకగా ఇస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పటినుంచి ధీమా కనబరుస్తున్నారు ఈసారి బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని పూర్తి నమ్మకాన్ని కనపరిచారు2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి కాయంవైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారుఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని పార్టీ నాయకులు అంటున్నారు వైకాపా మూడున్నర సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని వారు చెబుతున్నారు బద్వేలు నియోజవర్గంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వేగం చూస్తుంటే గతంలో కంటే భిన్నంగా ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు పదేపదే అంటున్నారు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలనుముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు వారు ఆరోపణలు చేస్తున్నారు సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని వారు ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు నిరుద్యోగులకు బృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని దేశం పార్టీ నాయకులు గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా

## వచ్చే ఎన్నికలలో బద్వేల్ అసెంబ్లీ స్థానంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం

## పార్టీ నాయకులు కార్యకర్తల ధీమా

నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని వారు గుర్తు చేశారు గత మూడేళ్లలో ఏ ఒక్కరికి ఈ పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని అరోపించారు తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలుగుదేశం నాయకులు ఆరోపిస్తున్నారు రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని వారు గుర్తు చేశారు రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉదాహరించారు నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు ఆరోపించారు సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు వారు గుర్తు చేశారు అనేక విషయాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనపై విసిగించింది ఉన్నారని తెలిపారు క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలుగుదేశం నాయకులు అంటున్నారు బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని పేర్కొన్నారు అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి ఓటర్లలో దాదాపు 70 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గ చూపుతున్నారు ఒక విధంగా చూసుకుంటే బద్వేల్ పట్టణం మొదటినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది కొన్ని తప్పిదాల వల్ల ఓటర్లు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉన్నప్పటికీ అటు ఇటు వెళ్లారు కానీ ఇప్పుడు పట్టణంలో పూర్తిగా పూర్వ పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి వచ్చాయి ఆ పార్టీకి పెద్ద ప్లస్ గా మారింది ఒక ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు ఇదే విషయాన్ని వారు గుర్తు చేశారు ఈసారి జరిగే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు పూర్తి ధీమా కనపరిచారు విజయమ్మ మరింత పట్టుదలగాముందుకు వెళితే బద్వేలు అసెంబ్లీ స్థానంలో తెలుగుదేశం పార్టీకి ఎదురు ఉండదని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూర్తి ధీమా కనబడుతున్నారు దివంగత మంత్రి వీరారెడ్డి రాజకీయ భీష్ముడుగా పేరు తెచ్చుకున్నారు అదే బాటలో విజయమ్మ ఆమె కుమారుడు రితేష్ కుమార్ రెడ్డి నడవవలసిన అవసరం ప్రస్తుత రాజకీయాలకు ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు

# ప్రజల ఆదరణ ఓర్వలేని వైసీపీ ప్రభుత్వం..

## మాచర్లలో దాడి పిరికిపంద చర్య

## టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య

కౌతాళం ఉదయం న్యూస్::పల్నాడు జిల్లా మాచర్లలో నిన్న జరిగిన దాడి పిరికిపంద చర్య అని మండల కన్వీనర్ ఉలిగయ్య మండిపడ్డారు. శనివారం స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాచర్ల ఏమైనా మీ అబ్బ జాగీర్ కాదని అక్కడ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూసి నిన్న జరిగినటువంటి ఇదేమి కర్మ కార్యక్రమానికి ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే టిడిపి నాయకులపై కార్యకర్తలపై దాడులు చేశారని మరియు ఆయన ఇంటికి నిప్పంటించి నువ్వు శునకానందం పొందుతున్నావని అక్కడ నీ అనుచరుడు రౌడీషీటర్ అయినటువంటి తురక కిషోర్ ఇంతకుముందు కూడా టిడిపి నాయకులపై దాడులు చేశాడని త్వరలోనే నిన్ను నీ పార్టీని బంగాళాఖాతంలో ప్రజలు కలిపేస్తారని ధ్వజమెత్తారు. అలాగే ఇంత దాడి జరుగుతున్న కూడా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం చాలా దారుణం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శి చూడి రోహిత్ గ్రామ సర్పంచ్ భర్త లక్కే గోవిందు.



# టిడిపి కార్యకర్తలపై వైసిపి వర్గీయులు రాళ్లు, కర్రలతో దాడి దుర్మార్గం

- రాజ్యాంగ హక్కును హరించేందుకు దాడులు
- జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప మరియు జిల్లా రైతుకార్యదర్శి వెంకటపతి రాజు
- దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

కౌతాళం :జిల్లా మాచర్లలో టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తుండగా వైసిపి గుండాలు పథకం ప్రకారం టిడిపి వర్గీలపై రాళ్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచడం అత్యంత దుర్మార్గమని కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చెన్న బసప్ప మరియు జిల్లా రైతు కార్యదర్శి వెంకటపతి రాజు తీవ్రంగా ఖండించారు. స్థానిక నివాసంలో ఏర్పాట్లు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అసమర్ధ పాలనను, అధికార పార్టీ దౌర్జన్యాలు, దుర్మార్గాలు, అవినీతి ,అక్రమాలను, కరెంటు, ఆర్టీసీ, గ్యాసు నిత్యవసర వస్తువుల ధరల పెంపు, వివిధ రకాల పన్నులతో బాదుడే బాదుడుతో దోపిడీ చేస్తున్న జగన్ రెడ్డి అసమర్ధ పాలనను ఎండగడుతూ టిడిపి ఇదేమి ఖర్మ కార్యక్రమం మాచర్ల పట్టణం మున్సిపల్ కార్యాలయం సమీపంలో చేపడుతుండగా దాడి చేయాలని ఉద్దేశంతో పథకం ప్రకారం వైసీపీ గుండాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని రాళ్లు కర్రలతో దాడి చేసి టిడిపి కార్యకర్తలను తీవ్రంగా గాయపరచడం, ఇటువంటి సంఘటనలను ముందుగానే పసిగట్టి అడ్డుకోవలసిన పోలీసులు ప్రతిపక్షం పై వైసీపీ సృష్టిస్తున్న ఆటంకాలను అడ్డుకోకుండా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయం అరాచకాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు నడిరోడ్డుపై కర్రలు, రాళ్లు మారణాయుధాలతో అధికార పార్టీ రౌడీలు దాడులు హత్యాయత్నాలు చేస్తుంటే పోలీసులు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు పట్టించుకోకపోవడం పల్నాడు మాచర్లలో ఫ్యాక్షన్ కు పరోక్షంగా సహకరించడమేనని అన్నారు. జగన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రంలో ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను జీర్ణించుకోలేక ఫ్యాక్షనిస్టు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వ్యక్తులతో ఇలాంటి ఫ్యాక్షన్ గొడవలు, దాడులు, హత్యాయత్నాలకు దిగుతున్నారని ఆరోపించారు. మాచర్లలో వైసిపి గుండాల హత్యాయత్నం సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ టిడిపి శ్రేణులకు వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుంది అన్నారు.

# విశ్వక్ సేన్.. మాస్ మహారాజా సేమ్ టు సేమా?

టాలీవుడ్ లో ఈ మధ్య ఒకే కథలు కొంచెం అటు ఇటుగా తెరపై కొస్తున్నాయి. కొన్ని ముందే రిలీజ్ కావడంతో వాటిని గమనించిన ఇతర మేకర్స్ తమ కథకు దగ్గరి పోలికలున్నాయని మధ్యలోనే తమ ప్రాజెక్ట్ లని నిలిపి వేస్తున్న సంఘటనలూ వున్నాయి. అలా కాకుండా తెలియకుండానే ఒకే కథలతో తెరపైకెక్కి పూర్తయి రిలీజ్ కి సిద్ధమవుతున్న సినిమాలు కూడా వుండటం విస్మయాన్ని కలిగిస్తోంది. ఒకే కథలతో తెరకెక్కిన రెండు సినిమాలు నెల రోజుల తేడాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ధమాకా'. త్రినాధరావు నక్కిన తెరకెక్కిస్తున్నాడు. 'పెళ్లి సందడి' ఫేమ్ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ డిసెంబర్ 23న విడుదలకు రెడీ అవుతోంది. ఈ మూవీ ట్రైలర్ ఇప్పటికే విడుదలైంది. మూవీని తెలుగుతో పాటు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో ఏక కాలంలో భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. రవితేజ నటిస్తున్న తొలి పాన్ ఇండియా మూవీ ఇది. ఇప్పటికే విడుదలైన లిరికల్ వీడియోలు టీజర్ ట్రైలర్ లు సినిమాపై అంచనాలని పెంచేశాయి. ఇదే తరహా కథతో మాస్ కా దాస్ విశ్వక్ సేన నటిస్తున్న 'దాస్ కి ధమ్కీ' రూపొందుతోంది. రీసెంట్ గా ఈ మూవీ ట్రైలర్ ని రిలీజ్ చేశారు. నివేదా పేతురాజ్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీకి హీరో స్క్రీన్ ప్లే దర్శకుడు విశ్వక్ సేనే. ఈ మూవీకి కథని ప్రసన్నకుమార్ బెజవాడ అందించాడు. ఇక్కడే అసలు తిరకాసు కనిపిస్తోంది. ఈ చిత్ర కథ రవితేజ 'ధమాకా'కు దగ్గరగా కనిపిస్తోంది. 'దాస్ కి ధమ్కీ'కి కథ అందించిన ప్రసన్నకుమార్ బెజవాడ.. రవితేజ 'ధమాకా'కు కథ అందించడం గమనార్హం. ఒకే కథని రెండు వెర్షన్ లు గా మార్చి ప్రసన్నకుమార్ బెజవాడ ఈ ఇద్దరు హీరోలకు హ్యాపీగా అమ్మేసినట్టుగా కనిపిస్తోంది. ఈ విషయం ట్రైలర్ లని పరిశీలిస్తే స్పష్టమవుతోంది. రెండు సినిమాలలోనూ హీరో క్యారెక్టర్ డ్యుయెల్ రోల్.. ప్రతీ విషయంలోనూ రెండు సినిమాలకు దగ్గరి పోలికలు కనిపిస్తుండటంతో అంతా విస్తూ పోతున్నారు. ఒకే కథని అలా ఎలా అమ్మేశాడో అర్థం కావడంలేదని కొంత మంది ఆశ్చర్యపోతున్నారట. రవితేజ నటించిన 'ధామాకా' ఈ డిసెంబర్ 23న రిలీజ్ కాబోతోంది. ఇక మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించి డైరెక్ట్ చేసిన 'దిస్ కా ధమ్కీ' ఫిబ్రవరిలో రిలీజ్ కాబోతోంది. నెల గ్యాప్ లో ఒకే తరహా కథలతో రూపొందిన సినిమాలు రిలీజ్ అవుతుండటంతో అందిరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ ఇద్దరిలో ఏ సినిమా హిట్టవుతుంది.. ఏది ఫట్టవుతుందో తెలియాలంటే ముందు రవితేజ 'ధమాకా' రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.



# బెట్టువీడిన జాన్వీ కపూర్ ఫైనల్ గా ఎన్టీఆర్ తో..?

గత కొంత కాలంగా టాలీవుడ్ లోకి అరంగేట్రం చేస్తానంటూ ఊరిస్తున్న బాలీవుడ్ బ్యూటీ దివంగత అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ ఎప్పటి కప్పుడు దాట వేస్తూ వస్తోంది. ఏ స్టార్ ప్రొడ్యూసర్ తనని తెలుగులో పరిచయం చేయాలని సంప్రదించినా షాకిచ్చే రెమ్యునరేషన్ ని డియాండ్ చేస్తూ నిర్మాతలని భయపెడుతూ వస్తోంది. ఇప్పటి వరకు జాన్వీని తెలుగులో పరిచయం చేయాలని శ్రీదేవి క్రేజ్ ని వాడుకోవాలని ఎంత ప్రయత్నించినా జాన్వీ కపూర్ రెమ్యునరేషన్ తో బెదరగొడుతూ వస్తోంది. రారమ్మని టాలీవుడ్ పిలుస్తున్నా బెట్టుచేస్తూ వస్తున్న జాన్వీ కపూర్ మొత్తానికి బెట్టు వీడినట్టుగా కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. 'ఆర్ ఆర్ ఆర్"తో ప్రపంచ వ్యాప్తంగా భారీ పాపులారిటీని సొంతం చేసుకోవడమే కాకుండా రికార్డు స్థాయి బ్లాక్ బస్టర్ ని సొంతం చేసుకుని యంగ్ టైగర్ ఎన్టీఆర్ పాన్ ఇండియా స్టార్ ల జాబితాలో చేరిపోయాడు. ఇంతటి క్రేజీ మూవీ తరువాత తన తదుపరి మూవీ కూడా అదే స్థాయిలో పాన్ ఇండియా మూవీగా వుండాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. 'ఆర్ ఆర్ ఆర్'తరువాత ఎన్టీఆర్ తన 30వ ప్రాజెక్ట్ ని స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో చేయబోతున్న విషయం తెలిసిందే. యువ సుధా ఆర్ట్స్ బ్యానర్ పై ఎన్టీఆర్ ఆర్ట్స్ నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో ఈ భారీ మూవీని తెరపైకి తీసుకురాబోతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా? అని ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే దర్శకుడు కొరటాల శివ మాత్రం 'ఆచార్య' ఇచ్చిన షాక్ కారణంగా ప్రతీ విషయంపై చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. దీంతో ఎన్టీఆర్ 30 ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. రీసెంట్ గా ప్రీ ప్రొడక్షన్ వర్క్ ని మొదలు పెట్టిన చిత్ర బృందం తాజాగా ఫిల్మ్ నగర్ లో ఆఫీసుని కూడా ప్రారంభించేసింది. తాజాగా ఎటిఆర్30 కోసం హీరోయిన్ గా జాన్వీ కపూర్ ని ఫైనల్ చేసినట్టుగా తెలిసింది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన దగ్గరి నుంచి హీరోయిన్ గా వినిపిస్తున్న పేరు జాన్వీ కపూర్.. తననే ఫైనల్ గా దర్శకుడు కొరటాల శివ ఫైనల్ చేయడంతో అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారట. గత కొంత కాలంగా బాలీవుడ్ లో వరుస ఫ్లాపుల్ని సొంతం చేసుకుంటున్న జాన్వీ కపూర్ ఫైనల్ గా తన బెట్టువీడి ఎన్టీఆర్ సినిమాతో టాలీవుడ్ లోకి అరంగేట్రం చేయడానికి రెడీ అయినట్టుగా చెబుతున్నారు. దీంతో ఎన్టీఆర్ 30 ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలతో పాటు నెట్టింట వైరల్ గా మారినట్టు తెలుస్తోంది. వచ్చే నెల ఈ మూవీని లాంఛనంగా ప్రారంభించి ఫిబ్రవరి నెంచి రెగ్యులర్ షూటింగ్ ని మొదలు పెట్టబోతున్నారని తెలిసింది. మరి జాన్వీ ఎంట్రీతో ఇప్పటికైనా ఎన్టీఆర్ 30 స్పీడందుకుంటుందా? అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి.



# విజయ్ కోసం దిల్రాజు పవన్ని దించేస్తున్నాడా?

టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న లేటెస్ట్ తమిళ మూవీ 'వారీసు'. ఇళయదళపతి విజయ్ హీరోగా నటిస్తున్నాడు. వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని తెలుగులో 'వారసుడు' పేరుతో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. తమిళ తెలుగు భాషల్లో 2023 సంక్రాంతి సందర్భంగా జనవరి 12న అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే రికార్డు స్థాయి థియేటర్లలని ఈ మూవీ కోసం దిల్ రాజు సిద్ధం చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ రిలీజ్ కి టైమ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ప్రమోషన్స్ ని జోరుగా మొదలు పెట్టేశారు. ఇప్పటికే 'రంజితమే..' తీ దళపతి.. ' అంటూ సాగే రెండు లిరికల్ వీడియోలని రిలీజ్ చేశారు. నెట్టింట ఇవి రికార్డు స్థాయి వ్యూస్ లో రికార్డులు సాధిస్తూ సినిమాపై భారీ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. ఇదిలా వుంటే ఈ మూవీ కోసం ఏకంగా దిల్ రాజు .. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నే రంగంలోకి దించేస్తున్నట్టుగా తెలుస్తోంది. 'వారీసు' దిల్ రాజు నిర్మిస్తున్న మొట్టమొదటి తమిళ సినిమా. దీంతో ఈ మూవీని చాలా ప్రత్యేకంగా భావిస్తూ రిలీజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని చెన్నైలో అత్యంత భారీ స్థాయిలో అట్టహాసంగా దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. ఈ భారీ ఈవెంట్ కు అక్కడి సూపర్ స్టార్లతో పాటు క్రేజీ స్టార్లని సెలబ్రిటీలని ఆహ్వానించబోతున్నట్టుగా తెలుస్తోంది. ఆ తరువాత హైదరాబాద్ లో హీరో విజయ్ తో పాటు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొనగా భారీ స్థాయిలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ని నిర్వహించబోతున్నాడట. తెలుగు వెర్షన్ 'వారసుడు' ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ని ఛీఫ్ గెస్ట్ గా ఆహ్వానిస్తున్నాడని ఇప్పటికే పవన్ తో ఈ విషయమై చర్చలు కూడా జరుపుతున్నాడని ఈవెంట్ కు రావడానికి పవన్ కూడా సుముఖతని వ్యక్తం చేశాడ తెలిసింది. గతంలో పవన్ కల్యాణ్ నటించిన 'బంగారం' మూవీ సెట్ లో తమిళ స్టార్ హీరో విజయ్ సందడి చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచే పవన్ విజయ్ మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని ఇద్దరు మంచి స్నేహితులు కావడంతో విజయ్ 'వారసుడు' ప్రీ రిలీజ్ ఈ వెంట్ లో పాల్గొనడానికి పవన్ కల్యాణ్ సుముఖతని వ్యక్తం చేశారని తెలుస్తోంది. 'వకీల్ సాబ్' నుంచి దిల్ రాజు .. పవన్ తో మంచి అనుబంధాన్ని కొరనసాగిస్తున్నాడు. అంతే కాకుండా సంక్రాంతికి 'వారసుడు' రిలీజ్ కానున్న నేపథ్యంలో ఇక్కడ పవన్ క్రేజ్ ని ఈ విధంగా 'వారసుడు'కు ఉపయోగించుకోవాలనే ఆలోచనలో దిల్ రాజు వున్నట్టుగా ఇన్ సైడ్ టాక్.



# ఇంగ్లండ్ క్రికెటర్ రెహాన్ అహ్మాద్ అరుదైన రికార్డు



పాకిస్తాన్‌తో జరుగుతున్న మూడో టెస్ట్‌లో అరంగేట్రం చేయడం ద్వారా ఇంగ్లండ్ క్రికెటర్ రెహాన్ అహ్మద్ అత్యంత అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లండ్ తరఫున అత్యంత పిన్న వయసులో టెస్ట్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆటగాడిగా రెహాన్ చరిత్ర సృష్టించాడు. రెహాన్.. 18 ఏళ్ల 126 రోజుల వయసులో టెస్ట్ అరంగేట్రం చేశాడు. రెహాన్‌కు ముందు ఈ రికార్డు బ్రియాన్ క్లోజ్ పేరిట ఉంది. క్లోజ్.. 1949లో 18 ఏళ్ల 149 రోజుల వయసులో టెస్ట్‌ల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. లెగ్ స్పిన్ బౌలర్ అయిన రెహాన్ పాకిస్తాన్ సంతతికి చెందిన వాడు. కౌంటీల్లో లీసెస్టర్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రెహాన్.. గత కౌంటీ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనను కనబర్చి ఇంగ్లండ్ సెలెక్టర్ల దృష్టిని ఆకర్శించాడు. రెహాన్.. ఇంగ్లండ్ తరఫున ఇదివరకే టీ20 అరంగేట్రం చేశాడు. 14 మ్యాచ్‌ల్లో 19 వికెట్లు పడగొట్టాడు. కాగా, ఇంగ్లండ్‌తో ఇవాళ (డిసెంబర్ 17) ప్రారంభమైన మూడో టెస్ట్‌ల్లో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 35 ఓవర్ల తర్వాత ఆ జట్టు 3 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ (8) తక్కువ స్కోర్‌కే ఔట్ కాగా.. షాన్ మసూద్ (30), అజహార్ అలీ (45) పర్వాలేదనిపించారు. బాబర్ ఆజమ్ (43), సౌద్ షకీల్ (18) క్రీజ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్, జాక్ లీచ్, మార్క్ వుడ్ తలో వికెట్ పడగొట్టగా.. అరంగేట్రం ఆటగాడు రెహాన్ అహ్మద్‌కు ఒక్క వికెట్ కూడా దక్కలేదు. ఇదిలా ఉంటే, పాకిస్తాన్‌తో 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఇంగ్లండ్ 2-0 తేడాతో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

# నిప్పులు చేరిగిన ఆస్ట్రేలియా బౌలర్లు.. 152 పరుగులకే కుప్పకూలిన దక్షిణాఫ్రికా

గబ్బా వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా బౌలర్లు పంజా విసిరారు. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో ప్రోటీస్ 152 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ బౌలర్లలో స్టార్క్, లాయాన్ మూడు వికెట్లతో దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించగా.. కమ్మిన్స్, బోలాండ్ తలా రెండు వికెట్లు సాధించారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో వికెట్ కీపర్ వెర్రెయిన్నే 70 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతడితో పాటు తెంబా బవుమా 38 పరుగులతో రాణించాడు. 70 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన వెర్రెయిన్నే అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. గబ్బాలో హాఫ్ సెంచరీ సాధించిన రెండో ప్రోటీస్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. అంతకుముందు 1963లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో జాన్ వైట్ 66 పరుగులు చేశాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే భారీ షాక్ తగిలింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**